నిరసనలు.. వినతులు

- పలు సమస్యలపై కలెక్టరేట్ ఎదుట కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన
- కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేత

సిరిసిల్లటౌన్: జిల్లాలోని కలెక్టరేట్ సోమవారం నిరసనలతో దద్దరిల్లింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వరుస నిరసనలతో ప్రాంగణం హోరెత్తింది. ప్రజా సమస్యలపై దృష్టిసారించి వెంటనే పరిష్కరించాలని కోరుతూ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కలెక్టర్ కార్యాలయంలో నేరుగా కలిసి తమ సమస్యలపై ఫిర్యాదు చేశారు.

ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి



ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌ను ఆశా కార్యకర్తలు ముట్టడించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఫిక్స్‌డ్ వేతనాలు చెల్లించి ప్రభుత్వ ఉద్యోగుల అన్ని బెనిఫిట్స్ అందించాలన్నారు. నాయకులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి మూశం రమేశ్, నాయకులు ఎల్లారెడ్డి, కోడం రమణ, అన్నల్‌దాస్ గణేశ్, రాజశేఖర్, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి జయశీల, తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ వేతనాలు ఇప్పించాలి



జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వేములవాడ రూరల్ కార్మిక సంఘం అధ్యక్షుడు ముదిగొపెల్లి అనిల్ కోరారు. కార్మికులను పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని, విధి నిర్వహణలో మృతిచెందిన కార్మికులకు రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. దహన సంస్కారాలకు రూ.20వేలు చెల్లించాలని తదితర డిమాండ్లపై కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. నాయకులు కాంతయ్య, రాజు పాల్గొన్నారు. .

దివ్యాంగుల మనోభావాలను గౌరవించాలి



రాష్ట్రంలోని దివ్యాంగుల మనోభావాలను ప్రభుత్వం గౌరవించాలని జిల్లా దివ్యాంగుల సమితి అధ్యక్షుడు మాదాసు మహేశ్ కోరారు. ఐఏఎస్ అధికారిణి సివిల్ సర్వీసెస్‌లో దివ్యాంగుల కోటాపై అనుచిత వ్యా ఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు మామిడాల నరేశ్, రఘు, రాజేందర్, శ్రీనివాస్, వినయ్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టులు భర్తీచేయాలి

ఐదేళ్ల క్రితం ఎనిమిదో తరగతి వరకు అప్‌గ్రేడ్ అయిన తమ గ్రామ ఎంపీయూపీఎస్ పాఠశాలకు ఎల్‌పీ, ఎస్, ఏ పోస్టులను భర్తీచేయాలని చేయాలని గ్రామస్తులు కోరారు. కలెక్టరేట్‌కు తరలివచ్చి వినతిపత్రం అందించారు. కలెక్టర్ స్పందించి పోస్టులను భర్తీచేయాలని కోరారు.

రెసిడెన్షియల్ పాఠశాలను కాపాడాలి

మర్రిమడ్లలోని ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలకు 2006లో 53 ఎకరాలు కేటాయించగా ఇప్పుడు కేవలం 11 ఎకరాల 22 గుంటలు మాత్రమే ఉందని లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సురేశ్ తెలిపారు. కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. కో ఎడ్యుకేషన్ పాఠశాలలో అడ్డుగోడ నిర్మాణం పూర్తి కాలేదన్నారు. ఫలితంగా విద్యార్థినులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. కబ్జాకు గురైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని పాఠశాల స్థలాలకు హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ప్లాట్లను రద్దుచేయాలి

మిడ్‌మానేరు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో గత సర్పంచ్, సెస్ డైరెక్టర్లు చేపట్టిన అక్రమ ప్లాట్లను రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా లే అవుట్ లేకుండా గ్రామ పంచాయితీ స్థలాల్లో ప్లాట్లను చేపట్టారని వాటిపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు చొక్కాల రాము, రాజమల్లు, వెంకటేశ్, దినేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

'జూకంటి'కి సన్మానం



సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా - చక్రపాణి

సిరిసిల్ల: సిరిసిల్లకు చెందిన ప్రముఖ కవి, రచయిత జూకంటి జగన్నాథంకు దాశరథి సాహితీ పురస్కారం రావడంపై మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి హర్షం వ్యక్తం చేశారు. విద్యానగర్‌లోని 'జూకంటి' ఇంటికి వెళ్లి జగన్నాథం దంపతులను జిందం కళాచక్రపాణి సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ కవి, రచయిత జూకంటి జగన్నాథంకు రాష్ట్రస్థాయి సాహితీ పురస్కారం రావడం అభినందనీయమన్నారు. ఇప్పటివరకు 11 అత్యుత్తమ పురస్కారాలను పొందిన జూకంటికి శుభాకాంక్షలు తెలిపారు.
ఎల్లారెడ్డిపేట: దాశరథి కృష్ణమాచార్య పురస్కారానికి ఎంపికైన కవి జూకంటి జగన్నాథంను సిరిసిల్ల జిల్లా ప్రజా సమీకృత సేవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. అధ్యక్షుడు రవివర్మ, సత్యాన్న రమేశ్, బండ నాంపల్లి, నరేందర్ పాల్గొన్నారు.

పూజారి మోహనాచారికి ఉత్తమ సేవా పురస్కారం



పురస్కారం అందిస్తున్న జీయర్‌స్వామి

సిరిసిల్లటౌన్: శ్రీశాల వెంకన్న క్షేత్రంలో ఐదు దశాబ్దాలకు పైగా అర్చక సేవలను అందించిన చిగురాల మోహనాచారికి ఉత్తమ సేవా పురస్కారం అందింది. తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం హైదరాబాద్ రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్చకులు, కులబాంధవులు పాల్గొన్నారు. సిరిసిల్ల వెంకటేశ్వర ఆలయంలో యాభైఏళ్లకు పైగా అర్చకుడిగా, రెండు పర్యాయాలు ధర్మకర్తగా మోహనాచారి సేవలు అందించారు. ఇటీవల పదవి విరమణ పొందిన ఆయనను విధి నిర్వహణలో సేవానిరతిని కీర్తిస్తూ రామచంద్ర రామానుజ జీయర్‌స్వామి చేతుల మీదుగా పురస్కారం అందించారు. కార్యక్రమంలో శ్రీరమణాచారి, వేణు గోపాలాచారి, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ ఫలితాల్లో ప్రతిభ



అజయ్

కోనరావుపేట: ఐఐటీ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నిమ్మపల్లికి చెందిన విద్యార్థి ప్రతిభ కనబర్చాడు. గ్రామానికి చెందిన వాల్యానాయక్-అరుణ దంపతుల కుమారుడు అజయ్ ఐఐటీ అడ్వాన్స్ పరీక్షలో ఆలిండియా స్థాయిలో 101 ర్యాంక్ సాధించి ఉత్తరాఖండ్‌లో బీటెక్‌కు ఎంపికయ్యాడు. అజయ్ హైదరాబాద్‌లోని నారాయణ కాలేజీలో ఇంటర్‌లో 983 మార్కులు సాధించాడు.

అధికారుల బదిలీ

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవోగా విధులు నిర్వహించిన దొంతుల రమేశ్ బదిలీపై తంగళ్లపల్లికి వెళ్లారు. ఆయన స్థానంలో తంగళపల్లి నుంచి కె.విజేందర్‌రెడ్డి వేములవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయానికి బదిలీపై రానున్నారు. రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన బాలు రుద్రంగికి బదిలీ అయ్యారు.

పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియమించాలి



మాట్లాడుతున్న మనోజ్ కుమార్

వీర్నపల్లి: పాఠశాలల్లో పూర్తిస్థాయి ఉపాధ్యాయులు నియమించాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు నష్టపోతున్నారని, పాఠశాలలు ప్రారంభమై రెండునెలలు గడుస్తున్నా పది విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో పాఠాలు ఇంకా మొదలు కాలేదన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియమించాలన్నారు. సంతోష్, కిరణ్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు

ఎంపీవోకు సన్మానం

కోనరావుపేట: మండల పంచాయతీ అధికారి మీర్జాను ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవోగా పనిచేసిన మీర్జా బదిలీ అయ్యారు. సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, సూపరింటెండెంట్ శంకర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



బోయినపల్లి: మాట్లాడుతున్న మల్లికార్జున్

బోయినపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో ఉదారి నర్సింహాచారి, ఎడపల్లి పరశురామ్, క్యాతం తిరుపతిరెడ్డి, కొనుకటి హరీశ్, జనగం లక్ష్మణ్, సుంకపాక ప్రభు, రాజూరి కిరణ్, గంగిపల్లి స్వామి కుమార్, బొంగాని అశోక్, అమిరిశెట్టి గంగయ్య, మారం ఉపేందర్, రెడ్డవేని రాజు, బ్రహ్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
తంగళ్లపల్లి: రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆడెపు రవీందర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మండలస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సీట్లు సాధించేందుకు కార్యకర్తలు కృషిచేయాలన్నారు. బీజేపీ నాయకులు కళికోట కాశీచరణ్, ఇటికల రాజు, మహేందర్, మహిళా అధ్యక్షురాలు కోడం భవిత, కోసిని యాదవ్, వినయ్, ఆశీర్వాద్, అరుణ్, రాజేందర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన నాయకులు



ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ మండల నాయకులు బుచ్చిలింగ్ సంతోష్‌గౌడ్, చేపూరి రాజుగౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రితో చర్చించినట్లు తెలిపారు.

అదనపు బస్సులు నడపాలి



రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు, విద్యార్థులు

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లికి అదనపు బస్సులు నడపాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో చేపట్టారు. బీఎస్పీ మండలాధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో రద్దీ పెరిగిందని, అదనపు బస్సులు వేయాలని కోరారు. నగరపు దేవేందర్, కె.రాజన్న, దోమకొండ అభిషేక్, మాంకాలి, పోతుగంటి రవి, సునీల్, ఇసంపల్లి బాబు, మల్యాల నవకాంత్, మల్యాల జ్యోతి భాపూలే, నరేందర్, తిరుపతి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

వీర్నపల్లి: చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రజలతో కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మద్యంతాగి వాహనాలు నడపవద్దని, గంజాయి, మత్తు పదార్థాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎల్లాగౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• కరపత్రాల ఆవిష్కరణ
సిరిసిల్లటౌన్: దళితులకు సామాజిక న్యాయం అంశంపై చేపట్టే రౌండ్‌టేబుల్ సమావేశం కరప్రతాలను సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ఆవిష్కరించారు. సోమవారం సిరిసిల్ల కార్మిక భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 28న జరిగే కార్యక్రమంలో అన్ని దళితవర్గాల ప్రజలు, నాయకులు హాజరు కావాలని కోరారు. నాయకులు గోనె ఎల్లప్ప, సోమ నాగరాజు, కపిల్ నారాయణ, బాల్‌రాజు, శంకర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

• పోస్టులను భర్తీచేయాలి
ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న అటెండర్, హిందీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాహెబ్ అధికారులను కోరారు. బొప్పాపూర్, గొల్లపల్లి గ్రామాల్లో డివైడర్లు, ప్రధాన కూడలిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని కోరారు. వీధి కుక్కల బెడదను నివారించాలన్నారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించినట్లు తెలిపారు.

• రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి
వీర్నపల్లి: మండల పరిధిలో కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చాడ భూమిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్ నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ ఆయాగ్రామాల ఏఈవోలకు అందించాలన్నారు.

• సెస్ హెల్పర్ నియామకం
ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో మరో సెస్ హెల్పర్‌ను అధికారులు నియమించారు. మేజర్ పంచాయతీలో విద్యుత్ సమస్య ఎక్కువగా ఉన్నందున సెస్ వినియోగదారుల ఇబ్బందులు తొలగించేందుకు బదిలీపై వెళ్లిన దాస్‌ను తిరిగి ఎల్లారెడ్డిపేటకు కేటాయించారు. పదిర హెల్పర్‌గా పనిచేస్తున్న రమేశ్‌ను మండలకేంద్రానికి కేటాయించడంతో ఇద్దరు హెల్పర్లు పనిచేయనున్నారు.

• ప్రమాదకర మొక్కలను తొలగించాలి
ముస్తాబాద్: మండలంలో హరితహారంలో నాటిన కొనో కార్పస్ అనే ప్రమాదకర మొక్కలను తక్షణమే తొలగించాలని బీజేపీ శక్తి కేంద్ర ఇన్‌చార్జి చీకొటి మహేశ్ కోరారు. మండల పరిషత్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు. ప్రజలు అస్తమా, శ్వాసకోస వ్యాధులకు కారణమయ్యే కొనోకార్పస్ మొక్కలను తొలగించాలన్నారు. పలుసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

• చికిత్స పొందుతూ మృతి
ముస్తాబాద్: మండలంలోని చిప్పలపల్లికి చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జంగ బాపురెడ్డి (34) సోమవారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బాపురెడ్డికి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చేరగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి సంతాపం తెలిపారు. మృతుడికి భార్య సుమలత, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

• వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి
ఎల్లారెడ్డిపేట: వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమాకాంత్ సూచించారు. తడిసిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, విద్యుత్ లైన్‌కు తగులుతున్న చెట్లను తాకవద్దన్నారు.

• చిన్నారులకు అక్షరాభ్యాసాలు
వీర్నపల్లి: మండలంలోని రంగంపేటలో సోమవారం నిర్వహించిన అమ్మ మాట.. అంగన్‌వాడిబాట ముగింపు కార్యక్రమానికి జిల్లా సీడీపీవో అలేఖ్య పటేల్ హాజరయ్యారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రేణుక, కళావతి అంగన్‌వాడి టీచర్లు నాగారాణి. జ్యోతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.
గంభీరావుపేట: మండలంలోని దేశాయిపేటతో పాటు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ బడిబాటలో భాగంగా సోమవారం సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

• నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్
రుద్రంగి: అనారోగ్యం బారినపడి వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమతలేని నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధి వరమని జెడ్పీటీసీ గట్ల మీనయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు.

రుణాలు అందజేత



కోనరావుపేట: మండలంలోని కొలనూర్ సింగిల్‌విండో పరిధిలో అన్నిరకాల రుణాలను అందిస్తున్నామని చైర్మన్ సంకినేని రాం మోహన్‌రావు అన్నారు. సింగిల్ విండో పరిధిలోని తూడి వెంకట్రావుకు రూ.6 లక్షలు, వీరవేణి మల్లేశంకు రూ.5.5 లక్షల ఎల్‌టీ రుణాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగిల్‌విండో పరిధిలోని రైతులకు ఇప్పటివరకు కేవలం పంట రుణాలను మాత్రమే అందిస్తున్నామని, చాలాఏళ్ల తర్వాత పాలకవర్గం కృషితో ఎల్‌టీ లోన్లు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాశవేని మహేశ్, కేడీసీసీ కోనరావుపేట మేనేజర్ విజయ్‌పవన్, సీఈవో రాజేశం, డైరెక్టర్లు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలుచేయాలి



చందుర్తి: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఓబీసీ మోర్చా నాయకులు



ముస్తాబాద్‌లో..

చందుర్తి: బీసీల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్‌రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చింతకుంట సాగర్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే డిక్లరేషన్‌ను ప్రకటించికపోతే కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగుతామన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు పోంచెట్టి రాకేశ్, ఓబీసీ నాయకులు మూడపల్లి ముకేశ్, చిలుముల హన్మయ్యచారి, సేరుక గంగరాజు, లోకోజి సతీశ్, రాంరెడ్డి వెంకట్‌రెడ్డి, పెరుక రంజిత్, మర్రి రాజు, నీరటి శేఖర్, సంపునూరి దేవయ్య, నేవూరి రవి, దయ్యాల దేవయ్య, మ్యాకల జలేందర్ తదితరులు పాల్గొన్నారు.
ముస్తాబాద్: ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చిగురు వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ సురేశ్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని మర్చిపోయిందని, బీసీల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం వెంటనే బీసీల కులగణన చేపట్టాలన్నారు. ఈ మేరకు నిధులు కేటాయించాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు పెంచాలన్నారు. బీసీ సబ్‌ప్లాన్‌కు రూ.20వేల కోట్లు మంజూరు చేయాలన్నారు. ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు శ్రీనివాస్‌రావు, గోపి, కాసోడి రమేశ్, కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్ర కళాకారులను ఆదుకోవాలి



సిరిసిల్లకల్చరల్: చిత్ర కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపెల్లి రాజేశ్వర్ కోరారు. సిరిసిల్లలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్టిస్టులు చిన్నచూపునకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంప్రదాయ కళారంగంపై ఆధారపడ్డ కళాకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నిరుపేద కళాకారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సత్యనారాయణ, మైదం మల్లేశ్, జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వడ్డేపల్లి సత్యం, గుండేటి రాజేశం, ఎండీ నజీర్, వెంగల పవన్, గుండేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'డిప్యుటేషన్‌ను రద్దు చేయాలి'



ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బాధ గోపి, రాజమల్లు ఉపాధ్యాయులు డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని మాజీ ఉప సర్పంచ్ ఒగ్గు రజిత డీఈవో కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు. గోపి ఆంగ్లం బోధిస్తుండగా, రాజమల్లు ఫిజిక్స్ బోధిస్తున్నారన్నారు. ఇప్పటికే పీడీ రాందాస్‌ను డిప్యూటేషన్‌పై పంపించారని, ఉపాధ్యాయ ఖాళీలతో విద్యార్థులకు బోధన ఎలా జరుగుతుందని పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ బాలరాజు, బాబా తదితరులున్నారు.

ఆడిట్ అధికారికి సన్మానం



రమేశ్‌ను సన్మానిస్తున్న ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు

వేములవాడ: రాజన్న ఆలయంలో లోకల్‌ఫండ్ ఆడిట్ అధికారిగా విధులు నిర్వహించి హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఆడిట్ అధికారిగా బదిలీపై వెళ్తున్న రమేశ్‌ను ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. గౌరవ అధ్యక్షుడు సిరిగిరి శ్రీరాములు, ఏఈవో ప్రతాప నవీన్, పర్యవేక్షకులు వెల్ది సంతోష్, అరుణ్, మహేశ్‌గౌడ్, సీనియర్ అసిస్టెంట్లు నూగూరి నరేందర్, తిరుపతి, శ్రీనివాస్, ఎడ్ల సాయి, పురాణం వంశీ, రాజు పాల్గొన్నారు

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



చందుర్తి: మహాకవి దాశరథి జయంతి సందర్భంగా సోమవారం మండలంలోని ఆశిరెడ్డిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

సిరిసిల్లఎడ్యుకేషన్: గురు పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పలువురు ఉపాధ్యాయులను జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రమేశ్, బీజేపీ రాష్ట్ర నాయకురాలు రాణిరుద్రమ హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు నరేందర్‌రావు, రాజశేఖర్, కటకం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లెంకల జయకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దాశరథి జయంతి



నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డిపేట: దాశరథి కృష్ణమాచార్యుల జయంతిని పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట జూనియర్ కాలేజీలో సోమవారం నివాళి అర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ దాశరథి రచనలు ప్రజలను పోరాటాల వైపు నడిపించాయన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ, అధ్యాపకులు మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీలాంటి విష్ణుప్రసాద్, ఆర్.గీత, కొడిముంజ సాగర్, అ గోలం గౌతమి, చిలుక ప్రవళిక, బోధనేతర సిబ్బంది ఎండీ తాజొద్దీన్, దేవేందర్, లక్ష్మి పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ముందస్తు బర్త్ డే విషెస్



ముస్తాబాద్: సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్‌కు బీఆర్ఎస్వీ మండల నాయకులు వినూత్నంగా ముందస్తు బర్త్‌డే విషెస్ తెలిపారు. బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు నవాజ్ ఆధ్వర్యంలో నాయకులు ఒంటిపై హ్యాపీ బర్త్ డే కేటీఆర్ అంటూ పెయింటింగ్ వేసుకున్నారు. పెద్ద చెరువులో బీఆర్ఎస్ జెండాలు చేతపట్టి ఈనెల 24న కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ముందస్తు విషేస్ చెప్పినట్లు నవాజ్ పేర్కొన్నాడు. కార్యక్రమంలో నాయకులు గూడూరి భరత్, నందు, యాదగిరి, రమేశ్, ప్రశాంత్, గుణశేఖర్, భాను, రాజు, మహేశ్, ఆదిల్, అభిషేక్, సాయి, వికాస్, నరేశ్ తదితరులున్నారు.